# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవ

# వేడుకలు

- అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత
- కాటారం అటవీ శాఖ అధికారి జె.స్వాతి







**కాటారం,మార్చి 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటా రం మండల కేంద్రం లోని అటవీ శాఖ క్షేత్ర అధికారి కార్యాలయం ఆవరణలో శుక్రవారం రోజున సాయంత్రం ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాటారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్వాతి ఆద్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అటవీ శాఖ క్షేత్ర అధికారి స్వాతి మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని,చెట్లను కాపాడి తే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని,వాతావరణం సమతుల్యంగా ఉంటుందని అన్నారు.అడవుల తోనే మానవ మనుగడ కొనసాగుతుందని పేర్కొన్నారు.అడవులు బాగుంటే వన్యప్రాణులు సురక్షితంగా ఉంటాయని,అందుకే అడవులను, చెట్లను కాపాడుకునే బాధ్యత అందరి పై ఉండాల ని అన్నారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి జె.స్వాతి,టీఆర్ఓ లు సురేందర్,శ్రీనివాస్ లు,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి.చంద్రశేఖర్,బీట్ ఆఫీసర్లు జయలక్ష్మి,రాజ్ కుమార్,సంజీవ్, రాజేందర్,అశోక్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మౌనిక,డీఈఓ రవికుమార్,నర్సరీ వాచర్లు, ప్లాంటేషన్ వాచర్లు, కార్యాలయ సిబ్బంది అంజి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పదవతరగతి పరీక్షల్లో

# ఉత్తీర్ణతను సాధించాలి





నవభూమి

వరంగల్

అనుబంధం

22 మార్చి ,2025 శనివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


## వడ దెబ్బ తగలకుండా చర్యలపై మండల స్థాయిలో

# టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 21** వడదెబ్బ తగలకుండా చేపట్టాలిసిన కార్యాచరణపై అన్ని మండలాల్లోని వివిధ శాఖలకు చెందిన అధికారులతో శుక్రవారం లింగాలఘనపూరంమండలంలోనిఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథులుగా పాల్గొనిమాట్లాడారు.పరిశుభ్రత నియమాలు పాటిస్తూ జనసంద్రం ఉండే చోట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు మండలంకు సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులను అందుబాటులో పెట్టుకోవాలనీ ఆన్నారు మార్చ్,ఏప్రిల్,మే.మూడు నెలల పాటు అతిజాగ్రత్తగాఉండాలన్నారుమండల స్థాయిలో తహసీల్దార్, ఎస్సై,ఎంపీడీఓ, మెడికల్ అధికారితో కలిపి టాస్క్ఫోర్స్ కమిటీని నియమించామని,వడ దెబ్బకు గురవుతే వెంటనే సమాచారంఇవ్వాలన్నారు వడ దెబ్బకు ఏఒక్కరు గురి కాకుండా..ఏఏ సమయంలో బయటికి రావాలో ఎప్పటి కప్పుడు ప్రజలకి అవగాహన కల్పించాలనీ ఆన్నారు అనంతరం ఈజిఎస్పనులగురించి మండలానికి ఉన్న టార్గెట్ ప్రకారంగా ఉపాధిహామీ పనులనుపూర్తిచేయాలన్నారు క్లస్టర్ లెవల్ మీటింగ్లను ఎప్పటికప్పుడు పెట్టుకోవలన్నారు సాగు నీరు సమస్యలు దృష్టికిరాగానే వెంటనే వ్యవసాయ,ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయి సందర్శన చేసి ... సమస్యను పరిష్కరించి వాస్తవాలు రైతులకు తెలియజేయాలన్నారు మండలం లో ఉన్న %ూ=ూ% దరఖాస్తుదారులకు అవగాహన కల్పించి రాయితీని వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు ఎవరైతే రుసుము చెల్లించారో.అట్టి వాటికి క్షేత్రస్థాయి పరిశీలనను పూర్తి చేసి ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు.టాక్స్ కలెక్షన్ ఎంత అయ్యిందని. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం రెడ్ నోటిస్ను ఎంత మందికి ఇచ్చారని పంచాయతీ రాజ్ సెక్రటరీలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు టాక్స్ తో పాటు నీటి పన్ను ను కూడా వంద శాతం వసూలు చేయాలన్నారు ఈ సమావేశం లో మండల తహసీల్దార్ రవీందర్, స్పెషల్ అధికారి హతీరాం,ఎంపీడీఓ జలెంధర్ రెడ్డి,మెడికల్ అధికారి రవి తేజ తదితరులు పాల్గొన్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ దర్శించి ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, అలాగే ధరణి లో పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలనీ తహసీల్దార్ రవీందర్కి తెలిపారు

## వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చూడాలి



## పదో తరగతి పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్‌టౌన్ మార్చి 21,నవభూమి:** శుక్రవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల సరళిని మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా జిల్లా యంత్రాంగం తగిన చర్యలు చేపట్టిందన్నారు.జిల్లాలో మొత్తం 8,183 మంది విద్యార్థులు పరీక్షకు నమోదు కాగా, 8,176 మంది హాజరయ్యారు. 7 మంది గైహాజరుకాగా, హాజరైన వారి శాతం 99.91గా నమోదైంది.జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి కేసముద్రం, కురవి, మహబూబాబాద్ మండలాల్లో పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**కాటారం,మార్చి 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మండల కేంద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల జూనియర్ బాలుర కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం,ఆదర్శ పాఠశాల లలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను శుక్రవారం రోజున అధికారులతో కలిసి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తనఖీలు నిర్వహించారు.పరీక్షలు ప్రశాంతంగా జరుగు తున్నాయని ఆమె తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు, సీఎస్, పరీక్షా కేంద్రాల అధికారులు,పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చేయూత

**మంగపేట, మార్చి 21(నవభూమి ):**మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన కుదురుపాక ముత్తమ్మ (70) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి దశదీశ కర్మలకు వారి కుటుంబానికి సహకారంగా శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతున ఈశ్వర్ చంద్ శర్మ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతులకంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం ఐదు కేజీల నూనె క్యాన్ వారి కుటుంబానికి సాకారంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్ట్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం చిరంజీవి, ట్రస్ట్ మండల ఉపాధ్యక్షులు దిద్ది నరేష్, ట్రస్ట్ సభ్యులు గౌరీ శంకర్, మైప సన్నీ, తడికల. స్వామినాథ్, తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులు పదవతరగతి పరీక్షల్లో

# ఉత్తీర్ణతను సాధించాలి

- అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 21** విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణతను సాధించాలని,జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.ఈస%శీ%ధర్భంగా శుక్రవారం జిల్లాలోని లింగాల ఘనపురం, నెల్లుట్లలో పదవతరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో లింగాలఘనపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈకేంద్రంలో ఎన్ని గదులు ఉన్నాయి?.ఎంత మంది పరీక్షకు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ శ్రీహరినిఅడిగితెలుసుకున్నారు.ఈకేంద్రంలో 9గదులను పరీక్షకు కేటాయించగా 214 మంది విద్యార్థులకి గాను అందరూ తెలుగు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు అన్ని గదులను కలెక్టర్ కలియ తిరిగి ఎలక్ట్రిసిటీ తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం నెల్లుట్ల జడ్పీఉన్నతపాఠశాలను సందర్శించిపరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ చలపతి రెడ్డికి పలు సూచనలతో సజావుగా అన్ని పరీక్షలు అయ్యేలా మానటరింగ్ చేయాలన్నారు ఈకార్యక్రమంలో డి ఈ ఓ రమేష్, మండల తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు





### వేసవిలో మంచినీటి

# సమస్య రాకుండా చూడాలి

- కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం
- అధికారులను ఆదేశించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,మార్చి 21 నవభూమి ప్రతినిధి:**మంథని నియోజక వర్గంలో వేసవిలో.మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని,అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్య రాకుండా చూడాలని రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.గురువారం రోజున రాత్రి కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని కాటారం, భూపాలపల్లి డివిజన్లులో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు.సబ్ డివిజన్ పరిధిలో 30 బోర్లు నిర్మానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అవసరం ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు.కాటారం సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో మినీ స్టేడియం, చిల్డ్రన్ పార్కు నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు.గ్రామాలలో సోలార్ పవర్ ద్వారా నీటి మోటార్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.సిఆర్ఆర్ ద్వారా ఉట్ల పోచమ్మ , దామర కుంట నుండి మానేరుకువెళ్ళే రోడ్డు, ఒడుపులవంచ గ్రామాలలో నాలుగు రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని వాటి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు.ఏ.సి.డి.పి నిధుల ద్వారా నిర్మాణంలో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాటరం సబ్ డివిజన్ కేంద్రంలో మంజూరు చేసిన కూరగాయల మార్కెట్,కమ్యూనిటీ హాలు నిర్మాణాలను టెండర్లను పిలిచి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు.కాటారం సబ్ డివిజన్ కు అంబులెన్సు,వైకుంఠ రథాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు.కాటరం సబ్ డివిజన్ కేంద్రం,మహదేవ పూర్ మండల కేంద్రాల్లో ఆర్.టి.సి బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసే పంపాలని ఆదేశించారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని చెరువుల నిర్మాణం పనులు భూసేకరణ త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.ఇసుక లారీల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఇసుక లారీలు అతి వేగాన్ని నిర్మూలించాలని విడియో కెమెరాలు,స్పీడ్ గన్స్,ప్రత్యేక చెక్ పోస్టులు, పార్కింగ్ ఏరియాలు ఏర్పాటు చేయాలని లారీలు రోడ్డు పై ఓవర్ టేకింగ్ చేయకుండా చూడాలని తనిఖీలు చేపట్టాలని టీజిఎంఐడిసి అధికారులతో కోఆర్డినేషన్ తో ఏరోజు పర్మిషన్ ఇచ్చిన లారీలను ఆ రోజు మాత్రమే పార్కింగ్ లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, రహదారి పై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని పోలిస్ శాఖ వారిని ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ అయిత ప్రకాశ్ రెడ్డి,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె,సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య భాదితున్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,మార్చి 21 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో అనారోగ్యంతో భాద పడుతున్న గారెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మేకల అశోక్ (అప్పి) ను గురువారం రాత్రి రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని,ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యమే మహాబలం - లేతకుల రంగారెడ్డి

### పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 21 (నవభూమి):** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో.రంజాన్ పండుగ ఉపవాస దిక్ష లు సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ - ఇ - ఇఫ్తార్"లి ఏర్పాటు చేసిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమన్ని ప్రారంభించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మరియు రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్లి, తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ ఫౌండేషన్ ప్రతినిధులు లిగజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,గబ్బేట యాకయ్య స్థానిక నాయకులు దేశబోయిన ఉపేందర్, కొమ్ము రాజు, నేరెళ్ల మహేష్, షేరజ్ పాషా, ఆశిక్ మౌలి సాబ్ యూసుఫ్ షన్ను రఫీ,, పూస కుమార్, నేరెళ్ల రాములు, కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు.





### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

# సర్వసభ్య సమావేశం

**కాటారం,మార్చి 21 నవభూమి ప్రతినిధి:**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి (కే) కార్యాలయంలో సంఘం అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు తోటపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ఇప్పటివరకు సంఘం లాబాల భాటలో,అభివృద్ధి లో నడుస్తుందని, మును ముందు కూడా సంఘం అభివృద్ధి కొరకు అందరూ కృషి చేయాలని అన్నాడు.రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ఈ సంవత్సరం ధాన్యం డబ్బులు వారి వారి అకౌంట్ లలో వేయడం జరిగిందని తెలిపారు.కొంతమంది రైతుల కు సన్న ధాన్యానికి బోనస్ డబ్బులు పడలేదని, అట్టి విషయంలో మంత్రి తో,జిల్లా కలెక్టర్ తో మాట్లాడానని,వారం రోజులలో ఆ బోనస్ డబ్బులు కూడా వారి వారి అకౌంట్ వేయడం జరుగు తుందని తెలియజేశాడు.సర్వసభ్య సమావేశం నిర్వహించినప్పుడు డైరెక్టర్ లు,రైతులు హాజరు కావాలని,వారి సలహాలు,సూచనలు కూడా సంఘానికి అవసరం ఉన్నదని అన్నాడు.ఎప్పుడు సమావేశం నిర్వహించిన అందరూ హాజరు కావాలని కోరాడు.2025 - 2026 ఖరీఫ్ సంవత్సరానికి ధాన్యం కొనుగోలు విషయంలో సంఘం డైరెక్టర్ లకు కూడా భాధ్యతలు ఇస్తున్నట్లు తెలిపారు.డైరెక్టర్ లు కూడా సంఘం ద్వారా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని సంఘం అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నాడు.ఇట్టి కార్య క్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, డైరెక్టర్లు ఐలి రాజబాబు,చీమల సత్యం,జక్కుల అజయ్ కుమార్,మారుపాక రాజేశ్వరి,బాసాని హిమాకర్, వేమునూరి ప్రభాకర్ రెడ్డి,బండి రమేష్, దండ్రు రాజయ్య రైతులు వెంకట్రాజం,భూపెల్లి రాజు,కుంభం రమేష్,సమ్మయ్య,రాజయ్య పురుషోత్తం,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది,సిఈఓ ఎడ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### అధ్యక్షత వహించిన సంఘం అధ్యక్షుడు తోటపల్లిప్రశాంత్





### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి

# యువత కీలకపాత్ర పోషించారు



ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**రాయపర్తి మార్చి 21(నవభూమి):**రాపయర్తి మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,యువ నాయకులకు దిశా నిర్దేశం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం యువత కీలకపాత్ర పోషించారని, సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, పార్టీలో కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని,అందరూ కలిసికట్టుగా పనిచేసి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలి దృష్టికి తీసుకురావాలని తెలిపారు, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వం విష ప్రచారాలు చేస్తున్న వారి విమర్శలను సమర్ధవంతంగా తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు తీసుకపోవాలని కోరారు, రానున్న స్థానిక ఎన్నికలలో, యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, మరికొద్ది రోజులలో అమలు చేయబోతున్న రాజీవ్ యువ శక్తి, పథకం అందుకు ప్రత్యేక నిదర్శనం అని తెలిపారు. ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటీ రవీందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, పట్టణ యువత అధ్యక్షులు పీరని ప్రవీణ్ మరియు మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు



# రైతు కంట నీరు ఆగాలంటే పంట చేలలోకి నీరు చేరాలి - రెంటాల గోవర్ధన్ రెడ్డి



**రాయపర్తి మార్చి 21 (నవభూమి):** రాయపర్తి మండలంలో గల వనమూరి మాటుకు మైలారం,రిజర్వాయర్ నుండి నీటి విడుదల, దాదాపు 400 ఎకరాలకు , నీటిని విడుదల చేసిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు నీటిని గురువారం అనగా 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయడం జరిగింది ఆయకట్టు గ్రామాలు అనగా రాగన్న గూడెం పెరికేడు, పానిస్తాండా ,గట్టి కళ్ళు, కొండాపురం ,కుందూరు సోమవారం ,గుర్తురు , మరియు వివిధ గ్రామాల ఆయకట్టు రైతులు నీటి విడుదలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా రాగన్న గూడెం రైతు రెంటాల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నీటి కొరత వల్ల పంటలు పండించక ఇబ్బంది పడుతుంటే రైతు సంతోషమే ప్రజా సంక్షేమం అని భావించి రైతు కంట నీరు ఆగాలంటే పంటచేర్లోకి నీరు రావాలని ఉద్దేశంతోటి మాటకు నీరును రిజర్వాయర్ నుండి వదిలింప చేసినటువంటి ఎమ్మెల్యే మరియు యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాగన్న గూడెం రైతులు వెంటాల గోవర్ధన్ రెడ్డి సరికొండ కృష్ణారెడ్డి ఈగల సాయిలు బండి కుమార్ ఘటికల్లు రైతులు కాశీనాథం షాపురం సాయిలు మరికొండాపురం రైతులు అశోక్ కుమార్ కంది రవీందర్ తదితరులు హర్ష భావం వ్యక్తం చేశారు.

# మిర్చి రైతుపై వరుణుడి పంజా కాల వర్షాలతో నష్టాలు

## అకాల వర్షంతో మిర్చి రైతులకు తీవ్ర నష్టం

**కాటారం,మార్చి 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, మహాదేవపూర్,మలహర్ మండలాలలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో మిర్చి రైతులు చాలా వరకు నష్టపోయారు.చేతికి వచ్చిన మిర్చి పంట ఎండలకు లేబర్ దొరుకక మిర్చి పంట భూమి లోనే ఉండడంతో ఈ వర్షం తో మొత్తం రాలిపోయిందని, కల్లాల్లో ఉన్న మిర్చి తడిసి పోయిందని,ఆరబోసిన మిర్చి కూడా మొత్తం తడిసి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లో మిర్చి పంట భూమి పై చెట్లు నేలకు ఒరిగి పడ్డాయని పంట భూమి పాలైందని ఆవేదన చెందుతున్నారు. ఒక ప్రక్క పంట దిగుబడి లేక,మరోప్రక్క పండిన మిర్చి పంటకు ఈ సంవత్సరం తగిన రేటు లేక మిర్చి రైతులు చావు భతుకుల మధ్య ఉన్న సమయంలో ఈ అకాల వర్షంతో ఇంకా తీవ్రంగా నష్ట పోవడం జరుగుతుందని మిర్చి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా మారింది మిర్చి రైతు పరిస్థితి. అసలే ఈ సీజన్ లో అనేక సవాళ్లను ఎదుర్కుని మిర్చి పంటను సాగు చేసిన అన్నదాత ను కడదాకా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. తెగుళ్ళు,తామర పురుగు ఉధృతితో మిర్చి పంటపై ఆశలు కోల్పోయి చేతికొచ్చిన కొద్దిపాటి పంటను అమ్ముకునేందుకు రైతులు సిద్ద మైన వేళ అకాల వర్షం వారి ఆశలపై నీళు చల్లింది.మార్కెట్ కు తరలించి అమ్ముకునేందుకు కల్లాల్లో సిద్ధంగా ఉంచిన మిర్చి తడిసి ముద్దయింది.రంగు మారిన మిర్చిని వ్యాపారులు తక్కువ ధరకు కొంటారని మిర్చి రైతుల్లో ఆందోళనలు మొదలయ్యాయి.





# జిల్లాలో వేగంగా జరుగుతోన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

- 25శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తు దారుల చొరవ
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 21** అనధికార లేఅవుట్ ప్లాట్లతో పాటు లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను 31మార్చి 2025 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు ఈసందర్భ%శీ%గా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి.రాయితీని పొందుతూ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని కలెక్టర్ తెలిపారు..ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించిన దరఖాస్తు దారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంట వెంటనే భూమినీ క్రమబద్ధీకరణచేస్తున్నారనీ ఆన్నారు ఇప్పటివరకు జిల్లా లో 2415 మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్కి రుసుము చెల్లించారని ఈఒక్కరోజైన శుక్రవారం 200 మందికి ప్రొసీడింగ్ అంది%శీ%చామన్నారు. మిగతా వాటికి కూడా త్వరగా క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ పూర్తి చేసి ప్రొసీడింగ్లను జారీ చేయాలనీ సంబంధిత అధికారులకు తెలిపారు నిర్ణీతగడువులోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణనుఉపయోగించు కునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తు దారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా సిబ్బంది ప్రోత్స హించాలని తెలిపారు.సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈసేవలను పొంద వచ్చునని, మార్చి31లోపు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు.సందేహాల నివృత్తికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం నంబర్ 9948187334.అలాగే జనగామ పురపాలక సహాయ కేంద్రం నంబర్ 8978207205లలో సంప్రదించ వచ్చని తెలియజేస్తున్నారు. కాగాపురపాలక ముఖ్యకార్యదర్శి దాన కోషోర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై పలు సూచనలు ఇచ్చారు.ఈ విసిలో క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు

## జనగామను సర్దార్ సర్వాయి పాపన్న

# జిల్లాగా నామకరణం చేయాలి

- తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ వేదిక నాయకుల విజ్ఞప్తి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 21** జనగామను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణము చేయాలని తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ వేదిక నాయకులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, పంజాల జైహింద్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. వేదిక సమన్వయర్త కన్న పరశురాములు గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రములో గల గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆద్వర్యంలో శుక్రవరం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించిన దీక్ష శిబిరంలో వారు పాల్గొని ప్రసంగించారు. అలాగే ఇతర బహుజన కులాలకు చెందిన నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.దీక్ష ప్రారంభించే ముందు చౌరస్తాలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. హైదారాబాద్తో పాటు నిర్మల్ , ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, సిద్దిపేట, యాదాద్రి,వరంగల్, హన్మకొండ, సూర్యాపేట, నల్లగొండ,రంగారెడ్డి,మెదక్ జిల్లాలకుచెందిన గౌడ సంఘాల నాయకులు, బహుజన నాయకులు చీపురు మల్లేశ్ యాదవ్, చల్లా సుదీర్ రెడ్డి, అంకెనపల్లి వేంకటేశ్వర్లు, సానాడి రాజు, గిద్ద రామ్నార్సయ్య, గొలుసుల దుర్గాచలం తదితరులు పాల్గొని సంఘీభావంతెలిపారు .ఈదీక్షలో120మంది నాయకులు పాల్గొన్నారు. కాగా సుమారు రెండు వేలకు పైగా గౌడ కులస్తులు, గీత కార్మికులు పాల్గొన్న ఈకార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర గురించి పోరాట పటిమ గురించి అనేక మంది ప్రసంగించారు, కళాకారులు పాటల ద్వారా అలరించారు.ఈశిబిరంలో జిల్లానాయకులు బైరాగోని యాదగిరి, నామాల శ్రీనివాసు, దూడల సిద్దయ్య, మెరుగు బాలరాజు, మార్క ఉపేందర్, తీగల సిద్ధులు, అంబాల రఘునాథ్ గౌడ్ అంబాల ఆంజనేయులు గౌడ్, మనోజ్ కుమార్ గౌడ్ మారగోని సిద్ధయ్య గౌడ్, శ్రీనివాసు, తాల్లపల్లి శివరాం గౌడ్, బాల్దే వెంకట మల్లు, బూడిద గోపి, మేకపోతుల ఆంజనేయులు గౌడ్, పొరుగు జిల్లాల నాయకులు పల్సాం సోమన్న, జెక్కె వీరాస్వామి, ఉడుతల బాలకృష్ణ, మార సోమరాజు, పాల్సం వెంకన్న,గుండాల మల్లేశ్ గౌడ్, బబ్బురి భిక్షపతి, బత్తిని వారి పులి శివకుమార్ పంజాల నర్సయ్య, పొన్నాల నారాయణ, బుర్ర పరశురాములు, అయిలోని సుధాకర్, పొడిశాల వెంకన్న, తండ రమేష్, పాంజాల శ్రవణ్, బొనగాని యాదగిరి, రామ్మోహన్ గౌడ్, సుదగాని హరిశంకర్, ఉస్మానియా సాంబశివుడు, వంగ రేణుక, లతా గౌడ్, సతీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



# దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి నిలబెడతా: సీఎం రేవంత్ రెడ్డి..

**జనగామ నవభూమి :** తెలంగాణకే ఆదర్శంగా స్టేషన్ ఘన్‌పూర్‌ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రూ.800 కోట్లతో స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు సీఎం తెలిపారు. ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రాంతం వరంగల్ అని, వరంగల్‌కు ఎయిర్‌పోర్టును కూడా సాధించుకున్నామని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం శివునిపల్లెలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.20,617 కోట్లతో రైతుల రుణాలు మాఫీ చేశామని చెప్పారు. తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని, ఆయన చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఉన్నామని అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..”తెలంగాణ అప్పులు గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాలి. తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారు. కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు పెట్టి పోయారు. రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొడితే.. రూ.7,200 కోట్లు మేం చెల్లించాం. గ్రూప్ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం. అన్ని వర్గాల ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం. కేసీఆర్ రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం నిర్మించారు. నిర్మించిన మూడేళ్లకే అది కూలిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరమని ప్రజలే అంటున్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో కట్టినవే. ఏటా తెలంగాణలో 1.56 కోట్ల టన్నుల ధాన్యం పండింది. తెలంగాణలో ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ సిద్ధమా?. ఏ టైమ్ అయినా.. ఏ ప్రాజెక్టుపై అయినా చర్చకు నేను సిద్ధం. కేసీఆర్, హరీశ్ రావు ఇద్దరూ రండి తేల్చుకుందాం.కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన తన అనుభవం తెలంగాణ ప్రజలకు ఎందుకు ఉపయోగించరు?. రాష్ట్రాభివృద్ధి కేసీఆర్‌కు పట్టదా?. తీసుకుంటున్న జీతానికైనా ఆయన న్యాయం చేయాలి. కల్వకుంట్ల కుటుంబం రూ.లక్ష కోట్లు ఎలా సంపాదించింది?. ఆ సంపాదన సీక్రెట్ ఏంటో ప్రజలకూ చెప్పండి. కనీసం నెలకు రూ.లక్ష సంపాదించే నైపుణ్యం యువతకు చెప్పండి. తెలంగాణను పాపాలపుట్ట మాదిరి అప్పులపాలు చేశారు. దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి బజారులో నిలబెడతా. కేసీఆర్ పాపాల చిట్టా మొత్తం విప్పుతా. కేసీఆర్‌ను జాతిపిత అని హరీష్‌రావు అంటున్నారు. ఆ జాతిపితకు.. కేసీఆర్‌కు పోలిక ఉందా?. అసలైన జాతిపితకు మందు వాసన తెలుసా?. అసలైన జాతిపిత దళిత వాడల్లో జీవితం గడిపితే.. మరి ఈ జాతిపిత ఎక్కడున్నారు?. తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ.. తెలంగాణ జాతిపిత అంటే ప్రొ. జయశంకర్” అని అన్నారు.

## బీఆర్ఎస్ నేతల అరెస్ట్.. జనగామ జిల్లాలో హై టెన్షన్

**జనగామ నవభూమి :** జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్‌లో ఇవాళ(ఆదివారం) సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. జనగామ జిల్లాలో పలు అభివృద్ధి పనుల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. రేవంత్ పర్యటన నేపథ్యంలో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. బీఆర్ఎస్ నేతలను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. సీఎం రేవంత్ పర్యటనను అడ్డుకుంటామని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే ప్రకటించారు.దీంతో బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేస్తున్నారు. సీఎం రేవంత్ టూర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను హౌస్ అరెస్ట్ చేశారు. ఘన్‌పూర్‌లోని రాజయ్య ఇంటి దగ్గర పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేస్తుండటంతో జనగామ జిల్లాలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.



# కిలాడీ లేడీ అరెస్టు..
# బయటపడ్డ ఘోరాలు

**వరంగల్‌నవభూమి :** కిలాడీ లేడీని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తు మందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది.హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన ఆ లేడీ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. సోషల్ మీడియాలో అట్రాక్షన్ కోసం ఫోటోలతో పాటు వీడియోలు పెడుతూ పలువురుని ఈ ముఠా తమ వైపుకు తిప్పుకుంది. మైనర్ బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించేవారు. వరంగల్ పరిధిలో పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి.. వారికి దగ్గరవుతూ ఆ అమ్మాయిలను యువకులకు ఎరగా వేసి.. వచ్చే డబ్బులతో ఈ ముఠా జల్సాలు చేస్తున్నారు.అయితే కిలాడీ లేడీకి డబ్బులు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలేసి వెళతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ.. బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలతోపాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం. అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ బాలిక మిస్సింగ్‌తో ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకువెళ్లిందని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చిన్నట్లు తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు లేడీ గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు తెలిసాయి. ఆమెతోపాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన తమకు ఎన్నో సంచలన విషయాలు వెలుగుచూశాయని

# కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు

**హనుమకొండ నవభూమి:** కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదని అన్నారు. అందుకే చర్చలేని సమయంలో, బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని చెప్పారు. ఇవాళ(మంగళవారం) హనుమకొండలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రులు పాల్గొన్నారు. దేవాదుల ఫేస్-3 పంప్‌హౌస్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించడానికి వచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని తెలిపారు. కమీషన్ల కోసం,శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దానికంటే రైతులు ఎక్కువ సాగుచేశారని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బడ్జెట్ సమావేశాలకంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చామన్నారు. ఎంత



పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళ్తామని అన్నారు. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే రైతులకు ఈ స్థితి వచ్చేది కాదని తెలిపారు. అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణమని అన్నారు. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేపు బడ్జెట్ సమావేశాలు ఉన్న కారణంగా ఇవాళే దేవాదుల పంప్ హౌస్ ప్రారంభించడానికి వచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# జనగామ జిల్లా పేరును మార్చితే మరో పోరాటానికి సిద్ధం

◆ జనగామ స్ఫూర్తిస్థూపానికి నల్లా కండువాలతో పాలాభిషేకంతో నిరసన

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 21** జనగామ జిల్లాను పేరు మార్చితే మరో పోరాటానికి సిద్ధమని జిల్లా జెఏసి నాయకులు మంగళంపల్లి.రాజు తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో గల ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద మంగళంపల్లి రాజు అధ్యక్షతన సమావేశమైన జిల్లా జెఏసి నాయకులు జనగామ జిల్లా పేరును మార్చకుండాప్రతిగటించాలని తీర్మానించింది ఈసందర్భంగా ఉద్యమకారులు నల్ల కండువాలను ధరించి జనగామ జిల్లాస్ఫూర్తి స్థూపం(జైన స్థూపం)కి పాలాభిషేకం చేసి జిల్లా పేరు మారిస్తే ఉద్యమానికి సిద్ధం అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉద్యమ కారులు డాక్టర్. లక్ష్మి నారాయణ నాయక్ మాట్లాడుతూ ,జనగామ జిల్లా పేరును మార్చాలని కొందరు కోరుకుంటే, జనగామ జిల్లా పేరు ఉండాలని అందరు.కోరుకుంటున్నారని తెలిపారు. జనగామ జిల్లా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ, జనగామ జిల్లా పేరును మార్చుడమ%శీ%టే ఇక్కడి మహనీయులను అవమానించడమే అన్నారు. ఏఒక్కరి పేరు పెట్టిన మిగితవారిని అవమానీ%శీ%చినట్లు మిగితా వర్గాల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని, కావున జనగామ జిల్లా పేరును యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఉద్యమ కారులు మల్లిగారి రాజు, గండి నాగరాజు, ఆకుల సతీష్, పిట్టల సురేష్, గంగా భవాని, మీసాల వెంకన్న,గన్ను కార్తీక్,ఆసర్ల సుభాష్, నర్ర నవీన్, తిరుమల్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, నల్ల రాహుల్, మద్దెల కార్తీక్, అజయ్, ఇమ్రాన్,

